# ప్రజాశక్తి

శనివారం ఏప్రిల్ 27 2024 8 పేజీలు

శ్రీకాకుళం

గాలి వీచింది... గూడు చెదిరింది

(2లో)

# నరసన్నపేటలో హోరాహోరీ

- కృష్ణదాస్‌పై వ్యతిరేకత
- వైసిపిలో తొలగని అసంతృప్తి
- గట్టి పోటీనిస్తున్న బగ్గు రమణమూర్తి

**నరసన్నపేటలో ఈసారి హోరాహోరీ పోరు నెలకొంది. సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకునేందుకు వైసిపి, గెలిచి తిరిగి నిలబెట్టుకోవాలని టిడిపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌పై నెలకొన్న అసంతృప్తితో జిల్లాలో ఒకప్పుడు కచ్చితంగా గెలుస్తామన్న సీటును నిలబెట్టుకోవడానికి వైసిపి చెమటోడ్చుతోంది. టిక్కెట్ కోసం మూడో జాబితా విడుదల వరకు వేచి చూసిన బగ్గు రమణమూర్తికి వైసిపిలో పరిణామాలు కాస్త సానుకూలంగా మారుతున్నాయి. కృష్ణదాస్ కుటుంబాన్ని వ్యతిరేకిస్తున్న వారంతా ఒక్కొక్కరుగా టిడిపిలో చేరుతుండడంతో వైసిపిలో కలవరం రేగుతోంది.**

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో కచ్చితంగా గెలిచే సీట్లలో నరసన్నపేట ఒక నియోజకవర్గంగా వైసిపి అధిష్టానం ఇప్పటివరకు లెక్కలు వేసుకుంది. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ గెలుపునకు ఎటువంటి ఢోకా ఉండదని భావిస్తూ వచ్చింది. నామినేషన్ల ప్రక్రియ మొదలైన తర్వాత క్రమేణా పరిస్థితులు మారుతున్నాయి. నియోజకవర్గ ముఖ్య నాయకులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతుండడంతో, వైసిపి కేడర్‌లో కొంత ఆందోళన నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల నాటి నుంచి కృష్ణదాస్‌పై ఉన్న అసమ్మతి చాప కింద నీరులా విస్తరించింది. తొలుత పోలాకి మండలంలో ప్రారంభమైన అసంతృప్తి సెగలు నియోజకవర్గమంతటా వ్యాపించాయి. పోలాకి మాజీ ఎంపిపి తమ్మినేని భూషణరావు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిపి టిక్కెట్ ఆశించారు. స్థానిక ఎన్నికలపై కోర్టు స్టే ఇవ్వడంతో, ఆయన తన సొంత గ్రామం సుసరాం సర్పంచ్‌గా పోటీ చేశారు. సర్పంచ్ పదవిపై వేరొకరికి మాట ఇచ్చిన (మిగతా...2లో)



ధర్మాన కృష్ణదాస్

బగ్గు రమణమూర్తి



# 94 నామినేషన్లు ఓకే

- అసెంబ్లీకి 81, పార్లమెంట్‌కు 13 ఆమోదం
- ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు ఓకే
- మొత్తం 28 నామినేషన్లు తిరస్కరణ
- 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం ముగిసింది. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు పరిశీలన చేపట్టారు. అభ్యర్థుల సమక్షంలో క్షుణ్ణంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనలు, వివరాలు అసమగ్రంగా ఉన్న వారి నామినేషన్లను తిరస్కరించారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గ స్థానాలకు 109, శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి 16 మొత్తం 125 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు వచ్చిన నామినేషన్లలో 81 ఆమోదం పొందగా, 28 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. శ్రీకాకుళం పార్లమెంట్ స్థానానికి వచ్చిన 16 నామినేషన్లలో 13 ఆమోదించగా, మూడు నామినేషన్లను తిరస్కరించారు.

అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో సంబంధిత రిటర్నింగ్ (మిగతా...2లో)

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

## జూన్ 29న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జాతీయ లోక్ అదాలత్‌ను జూన్ 29వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ జిల్లా అధ్యక్షులు జునైద్ అహ్మద్ మౌలానా వెల్లడించారు. జిల్లా కోర్టుతో పాటు ఆమదాలవలస, ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం, సోంపేట, టెక్కలి, కోటబొమ్మాళి, నరసన్నపేట, కొత్తూరు, పొందూరు, పాలకొండ, రాజాం కోర్టుల్లో ఆరోజున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పోలీసు, ఇన్సూరెన్స్, న్యాయాధికారులతో జిల్లా కోర్టులోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేసి పని భారం తగ్గించుకోవాలన్నారు. పోలీసులు రాజీ పడదగ్గ కేసుల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించి, ఎక్కువ కేసులు రాజీ చేసేందుకు కృషి చేయాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ అయితే పోలీస్ (మిగతా...2లో)

## టిడిపికి ఓటమి భయం

- చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మడం లేదు
- వైసిపి ప్రభుత్వంలోనే జిల్లా అభివృద్ధి
- ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఎన్ని హామీలు ఇచ్చినా గెలవలేమన్న భయం టిడిపి నాయకులకు పట్టుకుందని వైసిపి ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ప్రజలే కాదు, ఆ పార్టీ నాయకులే నమ్మడం లేదన్నారు. నగరంలోని టౌన్‌హాల్‌లో వైసిపి కార్యాలయంలో (మిగతా...2లో)

సమావేశంలో మాట్లాడుతున్న పేరాడ తిలక్

## వ్యయ పరిశీలకులు కంట్రోల్‌రూమ్ పరిశీలన

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాకు నియమితులైన వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారులైన కోమల్‌జిత్ మీనా, శరవణ కుమార్, నవీన్ కుమార్ సోనీలు కలెక్టరేట్‌లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల కంట్రోల్‌రూమ్ (మిగతా...2లో)

కలమటకు అభినందనలు తెలుపుతున్న అచ్చెన్నాయుడు తదితరులు

## వైసిపి కనుమరుగు ఖాయం

- రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు సిద్ధం
- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు
- జిల్లా అధ్యక్షులుగా కలమట బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలోని రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కలమట వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైసిపి కనుమరుగు కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జగన్ చేపట్టిన బస్సు యాత్ర తుస్సు యాత్రగా మారిందన్నారు. ఎక్కడా జనాలు రాని పరిస్థితి (మిగతా...2లో)

## నరసన్నపేటలో హోరాహోరీ

కృష్ణదాస్, భూషణరావు పోటీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సర్పంచ్ ఎన్నికల్లో భూషణరావు ఓడిపోయినా తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన భార్య ఎంపిటిసిగా గెలుపొందారు. ఆమెకు ఎంపిపి పదవి ఇచ్చేందుకు ధర్మాన ససేమిరా అన్నట్లు అప్పట్లోనే వార్తలు వచ్చాయి. సారవకోటలో ఎంపిపి చిన్నాల కూర్మినాయుడు, డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, జలుమూరు జెడ్‌పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, నరసన్నపేట మండలానికి చెందిన ముద్దాడ బాలభూపాల్ నాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ ప్రతినిధి పంగ బావాజీనాయుడు ఇలా అందరూ కృష్ణదాస్ వైఖరిపై లోలోపల మండిపోతున్నారు. దీంతో వారంతా ఒక్కటై కృష్ణదాస్‌పై అసమ్మతి గళం వినిపించారు.

### ఒక్కొక్కరుగా టిడిపిలో చేరిక

ధర్మాన కృష్ణదాస్‌కు టిక్కెట్ ఇవ్వవద్దంటూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల నాయకులు ఈ ఏడాది ఫిబ్రవరిలో నరసన్నపేటలో భారీ సమావేశం నిర్వహించారు. కొత్త వారికి ఎవరికి టిక్కెట్ ఇచ్చినా గెలుపు కోసం ఐక్యంగా పనిచేస్తామని అసమ్మతి గ్రూపు నాయకులు తేల్చిచెప్పారు. కృష్ణదాస్‌కు టిక్కెట్ ఇస్తే మాత్రం తాము సహకరించబోమని తేల్చిచెప్పారు. వీటిని పట్టించుకోని వైసిపి అధిష్టానం, కృష్ణదాస్‌కే టిక్కెట్‌ను ఖరారు చేసింది. దీంతో నాయకులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. సారవకోట ఎంపిపి చిన్నాల కూర్మినాయుడు మినహా దాదాపు అసంతృప్త నాయకులంతా టిడిపి గూటికి చేరిపోయారు. కేడర్ విడిచి వెళ్తుండడంతో, వైసిపికి కొంత నష్టం వాటిల్లనుందనే చర్చ నడుస్తోంది.

### స్వయంకృతాపరాధమేనా?

కృష్ణదాస్‌ను కేడర్ విడిచిపెట్టి వెళ్లడానికి స్వయంకృతాపరాధమే ప్రధాన కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీ వ్యవహారాల్లో కుటుంబ విపరీత జోక్యం, తొలి నుంచీ పార్టీని నమ్ముకున్న వారికి పదవుల్లో మొండిచేయి చూపడంతో సమయం కోసం వేచిచూస్తున్న వారంతా ఇప్పుడు బయటకు వస్తున్నట్లు తెలిసింది. బదిలీలు, చిన్నపాటి ఉద్యోగాలు వంటి రకరకాల పనుల కోసం వెళ్తున్న మండల, గ్రామస్థాయి నాయకులకు ఎమ్మెల్యే సతీమణి పద్మప్రియ నుంచి చేదు అనుభవం ఎదురైంది. తాము సూచించిన పేర్లను పక్కన పెట్టి ఆమెకు నచ్చిన విధంగా చేస్తున్నారన్న ఆగ్రహం వారిలో ఉంది. పార్టీ కోసం కష్టపడి, జేబులో డబ్బులు ఖర్చు చేసిన వారికి ఎటువంటి పనులూ ఇవ్వకపోవడంతో, వారు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. దాని ఫలితమే వైసిపి కేడర్ దూరమవుతుందన్న చర్చ నియోజకవర్గంలో సాగుతోంది.

## 94 నామినేషన్లు ఓకే

అధికారులు, నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, అభ్యర్థులు నియమించిన ఏజెంట్లు, ప్రతిపాదితులు, స్వతంత్రులు నామినేషన్ల పరిశీలన ప్రక్రియలో పాల్గొన్నారు. బి-ఫారంతో ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉండడంతో, అదే పార్టీ తరుపున నామినేషన్లు దాఖలు చేసిన వారి నామినేషన్లను తిరస్కరించారు. మరికొందరివి 3ఎ-ఫారం సమర్పించకపోవడం, అభ్యర్థిత్వాన్ని బలపరిచిన అభ్యర్థుల వివరాలు ఓటరు జాబితాలోని వివరాలకు సరిపోకపోవడంతో తిరస్కరించారు.

### ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు ఓకే

జిల్లాలోని ఒక పార్లమెంట్, ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి చేపట్టిన నామినేషన్ల పరిశీలనలో వైసిపి, టిడిపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్లు అన్నీ సక్రమంగానే ఉన్నాయి. ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం కాకపోవడంతో నామినేషన్లను అధికారులు ఓకే చేశారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉండడంతో, డమ్మీగా వేసిన వారి నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. శ్రీకాకుళం

| నియోజకవర్గం | నామినేషన్లు | ఆమోదం | తిరస్కరణ |
|---|---|---|---|
| పలాస | 14 | 10 | 4 |
| నరసన్నపేట | 11 | 8 | 3 |
| ఇచ్ఛాపురం | 13 | 9 | 4 |
| పాతపట్నం | 12 | 9 | 3 |
| ఎచ్చెర్ల | 17 | 12 | 5 |
| శ్రీకాకుళం | 10 | 9 | 1 |
| ఆమదాలవలస | 16 | 16 | 3 |
| టెక్కలి | 16 | 8 | 2 |
| **శ్రీకాకుళం (పార్లమెంట్)** | **16** | **13** | **3** |

పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన కలెక్టరేట్‌లో చేపట్టారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, సాధారణ ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి పాల్గొన్నారు. నామినేషన్లను రిటర్నింగ్ అధికారి ఆమోదించారు.

### 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు

నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 29వ తేదీ వరకు గడువు ఉంది. ఉపసంహరించుకోవాలకున్న అభ్యర్థులు నేరుగా హాజరు కావడమో, అనుమతి పొందిన తమ ప్రతిపాదిత సభ్యులు అభ్యర్థి సంతకంతో కూడిన అంగీకార పత్రం సమర్పించవచ్చు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత బరిలో ఉన్న అభ్యర్థుల లెక్క తేలనుంది. ఇక పోలింగ్ తేదీ సమీపిస్తుండడంతో, ప్రధాన పార్టీలన్నీ ప్రచార పర్వాన్ని ముమ్మరం చేస్తున్నాయి.

## జూన్ 29న జాతీయ లోక్ అదాలత్

యంత్రాంగానికి పెద్ద కేసులపై దృష్టి పెట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇన్సూరెన్స్ అధికారులు ఎక్కువ సంఖ్యలో మోటారు వాహన ప్రమాద కేసులను రాజీ చేయడం ద్వారా ప్రమాద బాధితులకు తక్షణము సహాయం అందే అవకాశం ఉంటుందన్నారు. లోక్ అదాలత్‌లో కేసు రాజీ అయితే ఇరు పక్షాలకూ గెలుపే ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, ఎఎస్‌పి జి.ప్రేమ్‌కాజల్, డిఎస్‌పిలు, ఇతర పోలీస్ అధికారులు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ మెట్ట మల్లేశ్వరరావు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నాగభూషణరావు, సుశీల, తంగి శివప్రసాద్, వాన కృష్ణచంద్, ఇన్సూరెన్స్ కంపెనీ స్టాండింగ్ కౌన్సిల్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు పెద్దసంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## వైసిపి కనుమరుగు ఖాయం

ఎదురైందన్నారు. గత ఎన్నికల్లో కోడికత్తి, ఈ ఎన్నికల్లో గులకరాయి డ్రామాలు ఆడి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ నాటకాలను ప్రజలు నమ్మడం లేదని చెప్పారు. ఒక్క అవకాశం ఇచ్చినందుకే రాష్ట్ర ప్రజలకు రాక్షస పాలన చూపిస్తే, మరో అవకాశం కల్పిస్తే రాష్ట్రాన్ని నరకకూపంగా మారుస్తారని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటమితోనే రాష్ట్ర భవిష్యత్ బాగుపడుతుందని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఎన్‌డిఎ కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీ కోసం ఈ ఎన్నికల్లో పలువురు త్యాగాలు చేశారని, అందులో కలమట కూడా ఒకరన్నారు. పార్టీకి కలమట అవసరాన్ని గుర్తించే జిల్లా అధ్యక్షులుగా చంద్రబాబు అవకాశం కల్పించారని తెలిపారు. కలమట వెంకటరమణ మాట్లాడుతూ అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జిల్లావ్యాప్తంగా టిడిపి అఖండ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. టిక్కెట్ కేటాయించకపోవడంతో తాను మనస్థాపానికి గురైనా, పార్టీలో సముచిత స్థానాన్ని కల్పించి చంద్రబాబు నాయుడు గౌరవించారని చెప్పారు. తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు. జిల్లాలో నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, నాయకులు చౌదరి బాబ్జీ, బోయిన గోవిందరాజులు, పడాల భూదేవి, కలమట సాగర్, ఖండాపు వెంకటరమణ, మాదారపు వెంకటేష్, పి.ఎం.జె బాబు, బొనిగి భాస్కరరావు, సింతు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపికి ఓటమి భయం

శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలు వచ్చినప్పుడే చంద్రబాబుకు ప్రజలు గుర్తుకొస్తారని తెలిపారు. ఏనాడైనా ఆయన ప్రజల సంక్షేమం కోసం ఆలోచించారా అని ప్రశ్నించారు. 13 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన హయాంలో చెప్పుకోవడానికి ఒక్క పథకం కూడా లేదన్నారు. ఎన్నికల ముందు హామీలు ఇస్తారని, తర్వాత వాటిని అమలు చేయరన్న విషయం ప్రజలందరికీ తెలుసునన్నారు. 2014 ఎన్నికల ముందు ఇదే కూటమి హామీలు ఇచ్చిందని, చివరకు రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేసిందని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి ఇచ్చిన హామీలను అమలు చేశారని కొనియాడారు.

జిల్లాకు కీ.శే రాజశేఖర్ రెడ్డి రిమ్స్, వంశధార తదితర అభివృద్ధి పనులు చేపట్టారని, ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి మూలపేట పోర్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, ఆస్పత్రి, ఉద్దానం మంచినీటి పథకం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వంలోనే జిల్లా అభివృద్ధి రూపురేఖలు మారాయని తెలిపారు. జగన్ నిర్వహించిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర, బహిరంగ సభలకు తరలివచ్చిన జనాలను చూసి టిడిపికి ఓటమి భయం పట్టుకుందన్నారు. ప్రచారానికి వెళు‌తున్న వైసిపి అభ్యర్థులను ప్రజలు అడుగడుగునా ఆదరిస్తున్నారని చెప్పారు. ఈనెల 27న వైసిపి ప్రకటించే మేనిఫెస్టో కోసం ప్రజలు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని చెప్పారు. మరో ఐదేళ్ల పాటు ప్రజల జీవితాల్లో ఆనందం నింపే మేనిఫెస్టో వస్తుందన్నారు. సంక్షేమ పథకాలు పొందిన ప్రతి కుటుంబం ఈ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వ రుణం తీర్చుకుంటారని చెప్పారు. జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ, శ్రీకాకుళం పార్లమెంట్ స్థానాల్లో వైసిపి అభ్యర్థులే విజయం సాధిస్తారని తెలిపారు. సమావేశంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, పార్టీ నాయకులు ఎం.ఎ బేగ్, మండవిల్లి రవి, ఎ.వి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్‌రూమ్‌ను పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకులు

## కంట్రోల్‌రూమ్ పరిశీలన

ఇన్‌ఛార్జి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు అన్ని విభాగాలను పరిచయం చేశారు. ఎంసిఎంసి, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ సెల్, ఎక్స్‌పెండేచర్ మానిటరింగ్‌సెల్, సీజర్స్, సువిధ, గ్రీవిన్స్ రిడ్రెసల్ సెల్ తదితర విభాగాల సిబ్బంది నిర్వర్తిస్తున్న విధుల గురించి పరిశీలకులకు వివరించారు. కంట్రోల్‌రూమ్‌తో పాటు జిల్లా సీజర్స్ స్క్రీనింగ్ కమిటీ ద్వారా కూడా పట్టుబడిన నగదు, ఆభరణాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించి విచారణ, నిజ నిర్ధారణ అనంతరం అప్పగించనున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై పరిశీలకులు ఆరా తీశారు. మీడియాలో ఎన్నికల ఏర్పాట్లపై, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును ఆరా తీశారు. ఆయా విభాగాలు నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేశారు.

కంట్రోల్‌రూమ్‌లో సిసి కెమెరాల ద్వారా జరుగుతున్న పర్యవేక్షణ, ఎఫ్‌ఎస్‌టి బృందాలకు అమర్చిన జిపిఎస్ విధానాన్ని ఆసక్తిగా చూసి, ప్రశ్నలు అడిగారు. స్టాటిక్, ఫ్లయింగ్ సర్వేలెన్స్ బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబంధించి ఆయా వాహనాలకు అమర్చిన జిపిఎస్ విధానం ద్వారా ఆయా వాహనాలు ఎక్కడ ఉన్నది, ఆయా నిఘా బృందాల కదలికలను పర్యవేక్షించే తీరును తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల కమిషన్‌కు రోజువారీ నివేదికలు పంపే విధానాన్ని పరిశీలించారు. షాపులకు మద్యం సరఫరా విధానాన్ని, దాన్ని పర్యవేక్షించే వ్యవస్థను పరిశీలించారు. సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు డిఆర్‌డిఎ పీడీ కిరణ్ కుమార్, ఆడిట్ అధికారి సుల్తానా, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి వాసుదేవరావు, హౌసింగ్ పీడీ గణపతిరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు తదితర అధికారులు ఆయా విభాగాల పనితీరు విధానాన్ని వివరించారు.

- ఆరు నెలలుగా దీనస్థితిలో వృద్ధురాలు
- ముళ్ల పొదలు, చెట్ల కిందే నివాసం

## గాలి వీచింది.. గూడు చెదిరింది

**ప్రజాశక్తి - నౌపడ**

సంతబొమ్మాళి మండలం నౌపడలో వృద్ధురాలు గుజ్జు భూలమ్మ గూడు ఈదురుగాలులకు ఎగిరిపోవడంతో... ముళ్లపొదలు, చెట్ల కిందనే ఉంటోంది. ఇలా ఆరేడు రోజులు కాదు, ఆరు నెలలుగా దీనస్థితిలో ఉంది. వృద్ధాప్యంలో తన అనే వారు పట్టించుకోక ఒంటరిగా బతుకు బండిని ఈడుస్తోంది. పేదరికం కారణంగా ఉన్న ఇంటిని స్థలాన్ని అమ్మేసి కాలం వెళ్లదీస్తుంది. ఆమె దీనస్థితిపై పలువురు స్పందించి నౌపడలోని ఓరిమడి వద్ద రేకులతో షెడ్డును నిర్మించారు. అందులో నివాసం ఉంటున్న భూలమ్మకు ఆరు నెలల కిందట ఈదురుగాలుల రూపంలో అనుకోని కష్టం వచ్చింది. తాను నివాసం ఉంటున్న గూడు రేకులతో సహా కూలిపోయి నిరాశ్రయురాలైంది. ఆ సమయంలో ఆమె ఆ గూడులోనే ఉన్నా, ప్రమాదం తప్పింది. ఇక అప్పట్నుంచీ చెట్ల కింద, ఆలయాల వద్ద, తెలిసిన వారి గడపలో తలదాచుకుంటూ జీవనం సాగించేది.

వయసు మీద పడడంతో ఏ పనీ చేయలేక కేవలం ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్, రేషన్‌పైనే ఆధారపడి జీవిస్తోంది. ఆమె కూతురు హైదరాబాద్‌లో ఉండగా, కొడుకు ఎక్కడ ఉన్నాడో తెలియదని చెప్తోంది. బాగోగులు చూసేవారు లేక ఎండకు, వానకు తలదాచుకోవాలంటే వేరే మార్గం లేక ఊరి చివర ఓరిమడి వద్ద తన షెడ్డులోని రేకులను కిందపరుచుకుంటూ కాలం వెళ్లదీస్తోంది. కొంతమంది అప్పుడప్పుడు ఆహారం అందిస్తున్నారు. భూలమ్మ దీనస్థితిని చూసిన పలువురు ఆమెకు ఒక నివాసాన్ని ఏర్పాటు చేసేందుకు ఇటుకలు, ఇసుక తెచ్చి వేసినా... కొంతమంది ఆ స్థలంపై అభ్యంతరం వ్యక్తం చేస్తుండడంతో నిర్మాణ పని ముందుకు సాగలేదు. బయట ఎండకు ఉండలేకపోతున్నానని, ఉండడానికి చిన్న గూడు వేస్తే అందులో తలదాచుకుంటానని వేడుకుంటోంది. దాతలు, స్వచ్ఛంద సంస్థలు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

రేకులపైనే పడుకున్న భూలమ్మ

పార్టీలో చేరిన వారితో మంత్రి అప్పలరాజు

## నాడు-నేడు తేడా పరిశీలించాలి

**ప్రజాశక్తి- పలాస**

వ్యాపారవేత్త తమలంపూడి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యాన యవకులు టిడిపి నుంచి వైసిపిలోకి చేరు. వారికి పశు సంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ర్యాలీగా ప్రగతి భవన్‌కు చేరుకొని పార్టీలో చేరారు. అలాగే బంటుకొత్తూరు పంచాయతీ కేసుపురానికి చెందిన 40 మంది యువత వైసిపిలో చేరారు. మంత్రిగా అప్పలరాజు ఐదేళ్లలో చేసిన అభివృద్ధి చూసి చేరామని తెలిపారు. కార్యక్రమంలో తమలంపూడి శ్రీనివాసరావు, హనుమంతు వెంకటరావు, సీదిరి త్రినాత్, సాగరాన వినోద్‌కుమార్, ఎం.ఎన్.మూర్తి, వరిశ బాలకృష్ణ పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకులు

## వ్యయ పరిశీలకులు పరిశీలన

**టెక్కలి :** పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఇప్పటి వరకు ఎంత ఖర్చు పెట్టారనే విషయాలపై పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు శరవణ్‌కుమార్ శుక్రవారం టెక్కలి వచ్చారు. ఈ మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరూల్ కమర్‌ను మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.

అభినందిస్తున్న తులసీదాస్‌రెడ్డి

## ఉత్తమ విద్యార్థులకు సత్కారం

**ప్రజాశక్తి- ఇచ్ఛాపురం**

డిగ్రీ థర్డ్ సెమిస్టర్ ఫలితాల్లో స్వర్ణభారతి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఎప్పటి లానే వారి ప్రతిభను కనబరిచారని డైరెక్టర్ చాట్ల తులసీదాస్‌రెడ్డి తెలిపారు. వలపల హర్షిత ఎంపిసిఎస్‌లో 9.4 పాయింట్లు సాధించి డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. 9.1 పాయింట్లతో చల్లా లిఖిత ఎంపిసిఎస్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. దీంతో వీరికి శుక్రవారం దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట

**కవిటి:** మండలంలోని జల్లుపుట్టుగలో ఆంజనేయ విగ్రహం ప్రతిష్ట శుక్రవారం వైభవంగా నిర్వహించారు. యాత్రికులతో పాటు నాయకులు లోల్ల రాజేష్, కడియాల ప్రకాష్, నర్తు శివాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానంలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాజేష్

# ఒక్క అవకాశం ఇవ్వండి

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

**ప్రజాశక్తి- పలాస**

ఎన్‌డిఎ ఉమ్మడి అభ్యర్థి గౌతు శిరీషకు ఒక్క అవకాశం ఇవ్వాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు ఓటర్లను కోరారు. మండలంలోని కొత్తపల్లి, ముకుందపురం, బాలాజీపురం, సిద్ధిగాం, రాధాకృష్ణాపురం గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి చెందాలన్న, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్న చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గౌతు శిరీషను గెలిపిస్తే పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. ఎంపీ రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీషకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దువ్వాడ హేంబాబు చౌదరి, దువ్వాడ శ్రీకాంత్, కొర్ల కన్నారావు, బి.నాగరాజు, దువ్వాడ సంతోష్‌కుమార్, టి.గంగారాం, బావన దుర్యోధన, పాలవలస వైకుంఠరావు, దువ్వాడ లక్ష్మీభార్గవి పాల్గొన్నారు.

# ఎపిఎస్‌ఎస్‌టిఎఫ్ డివిజన్ అధ్యక్షునిగా సంజీవరావు

**కోటబొమ్మాళి:** ఎపిఎస్‌ఎస్‌టిఎఫ్ టెక్కలి డివిజన్ అధ్యక్షునిగా సామ సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డేపల్లి పాపారావులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఎపిఎస్‌ఎస్‌టిఎఫ్ ఆధ్వర్యాన శ్రీకాకుళం స్కౌట్ అండ్ గైడ్స్ భవనంలో కరిమి రాజేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంజీవరావు

### జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాడాన రాజు

**సంతబొమ్మాళి :** ఎపి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాడాన రాజు రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజు ప్రస్తుతం మండలంలోని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గతంలో రాష్ట్ర ఉత్తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ అవార్డుకు రాజు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర సిలబస్ భారం తగ్గించాలని, విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలకూ ఇద్దరేసి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ పోస్టులు కేటాయించాలని కోరారు. ప్రతి పాఠశాలలోనూ సాంఘిక శాస్త్ర ప్రయోగశాల ఏర్పాటు చేయాలన్నారు. రాజు ఎన్నికపై ఉపాధ్యాయులు హర్షం తెలిపారు.

# రెండు నామినేషన్లు తిరస్కరణ

**ప్రజాశక్తి- ఇచ్ఛాపురం**

మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్ పరిశీలనలో రెండు తిరస్కరణ అయ్యాయని ఎన్నిక రిటర్నింగ్ అధికారి సుదర్శన్‌దొర తెలిపారు. ఇటీవల ఏసిన అభ్యర్థులు నామినేషన్‌ను అభ్యర్థుల సమక్షంలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సరైన పత్రాలు సపర్పించకపోవడం అండర్ ఏజ్ కారణాలు వల్ల గుడిస తరుణ్‌రాజా, స్వతంత్ర అభ్యర్థి నామినేషన్, వైసిపి దాఖలు చేసిన పిరియా రాజారావు నామినేషన్‌లో ఫారం ఎ,బిలు సబ్‌మిట్ చేయకపోవడంతో తిరస్కరించామని అన్నారు. దీంతో మిగిలిన 11 నామినేషన్ల సక్రమంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, అభ్యర్థి బెందాళం అశోక్, వైసిపి అభ్యర్థి, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఇండియా ఫోరం అభ్యర్థి మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, వెదవర బిషాయి, జన్నెల వరప్రసాదరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి సుదర్శన్‌దొర

# టిడిపిలో చేరిక

పార్టీలోకి ఆహ్వానిస్తున్న వెంకటన్న చౌదరి

**పలాస:** పలాస టిడిపి కార్యాలయంలో శుక్రవారం టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి సమక్షంలో వజ్రపుకొత్తూరు మండలం పెద్దబాడాంకు చెందిన పలువురు టిడిపిలో చేరారు. వారికి వెంకన్న చౌదరి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీత శంకర్, పీత దివాకర్, పీత తిరుపతి, వంకల తిరుపతి, పీత ఢిల్లీ, కొల్లి మోహనరావు, శ్రీకాంత్, వంకల బాలకృష్ణ, బుల్లోజు శశిభూషణ్, మరాడ దుర్యోధన, వల్లభరావు పాల్గొన్నారు.

# చిరంజీవిని విమర్శించే అర్హత లేదు

**ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా పిఠాపురంలో ప్రచారానికి వస్తున్న ఆయన సోదరుడు చిరంజీవిపై వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు అని కాపు జెఎసి రాష్ట్ర కన్వీనర్ ఆరేటి ప్రకాష్‌రెడ్డి అన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిరంజీవిని విమర్శించే అర్హత సజ్జలకు ఎక్కడుందని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం కాపులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక అంశాల్లో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. కాపు కార్పొరేషన్, రిజర్వేషన్లను సైతం భ్రష్టుపట్టించిందన్నారు. అభివృద్ధిలో, సంక్షేమంలో రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ భ్రష్టు పట్టించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. భూ హక్కు చట్టాన్ని తీసుకొచ్చి రైతుల భూమిని వారికి లేకుండా చేసే కుట్రకు పాల్పడిందని ఆరోపించారు. ప్రజల ఆస్తులకు రక్షణ కరవవుతోందన్నారు. తాత, తండ్రులు సంపాదించిన ఆస్తి పత్రాలపై జగన్ ఫొటో ముద్రించడం ఆక్షేపణీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేసిన వైసిపిని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాస్, టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణరావు, పాండ్రంకి శంకర్, పెద్దిన కవిత తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రకాష్‌రెడ్డి

మృతదేహాలను తీసుకెళ్తున్న గ్రామస్తులు

## మృత్యువులోనూ వీడని బంధం

### భార్య మరణం తట్టుకోలేక భర్త మృతి

**ఎల్‌ఎన్‌పేట :** మూడుముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. ఏడుడుగులు నడిచారు. సంసార నౌకలో ఆప్యాయంగా పయనించారు. ఆన్యోన్యంగా జీవించారు. కన్న బిల్లలను కంటిపాపల్లా పెంచి పెద్ద చేశారు. ఇంతలో వృద్ధాప్యం వారిని పలకరించింది. అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. దీంతో భార్య మృతి చెందింది. గంటల వ్యవధిలోనే భర్తకూడా మృత్యువాత పడ్డాడు. ఈ విషయ ఘటన మండలంలోని శ్యామలాపురం పునరావాస కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... శ్యామలాపురం పునరావాస కాలనీలో ఉంటున్న నెల్లి అమ్ములు (69) గురువారం అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో భర్త ఏకాశి రాత్రంతా కన్నీరుమున్నీరుగా విలపించారు. శుక్రవారం ఉదయం ఆమె దహన సంస్కారణకు కుటుంబ సభ్యులు సిద్ధమయ్యారు. అక్కడే రోదిస్తూ... ఉన్న ఆమె భర్త ఏకాశి (77) అమ్ములుకు చివరి స్నానం చేయిస్తూ... హఠాత్తుగా కుప్పకూలిపోయాడు. కొన్ని గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

**ప్రజాశక్తి- మెళియాపుట్టి**

ప్రభావతి (ఫైల్)

మెళియాపుట్టి మండల కేంద్రంలో అను మానాస్పదస్థితిలో గురజాడ ప్రభావతి (50) మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు. గతంలో భర్త చనిపోయాడు. పెద్ద కుమా రుడు విశాఖలో ఉంటు న్నాడు. చిన్న కుమారుడు నాని జమ్మూలో సిఆర్‌పిఎఫ్ జవాన్‌గా పనిచేస్తున్నాడు. దీంతో ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. గత నాలుగు రోజులుగా చిన్న కుమారుడు తల్లి సెల్‌కు ఫోన్ చేస్తున్నాడు. తల్లి ఫోను ఎత్తకపోవడంతో పక్కింట్లో ఉన్న పెద్దమ్మకు ఫోన్ చేసి విషయం తెప్పాడు. ఆమె వెళ్లేసరికి ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో వెంటనే ఆ విషయం కుమారులకు చెప్పింది. పెద్ద కుమారుడు రవికుమార్‌కు శుక్రవారం వచ్చి చూడగా... ఆమె మృతి చెందింది. శరీరం మొత్తం నల్లగా తయారై గుర్తుపట్టలేని విధంగా ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్ఐ జి.రాజేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యంతో వ్యక్తి అరెస్టు

**మెళియాపుట్టి :** మండలంలోని చాపరలో ఉన్న సాకలి వీధికి చెందిన పొత్తంగి కృష్ణమూర్తి మద్యం బాటిళ్లతో శుక్రవారం పట్టుబడ్డారని టెక్కలి ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ జి.ఎస్.రాజశేఖర్ తెలిపారు. మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించామని అన్నారు. ఒడిశాకు చెందిన నాలుగు, ఆంధ్రాకు చెందిన 48 మద్యం మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. మద్యాన్ని స్వాధీనం చేసుకుని కృష్ణమూర్తి అరెస్టుని అరెస్టు చేశామన్నారు. దాడుల్లో డిటిఎఫ్ పలాస సిఐ పి.రామచంద్రకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

# తమ్మినేని విస్తృత ప్రచారం

పోస్టర్లను పంపిణీ చేస్తున్న సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

సంక్షేమ పథకాలు జగన్‌తోనే సాధ్యమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శుక్రవారం పురపాలక సంఘంలోని ఐదవ వార్డు పరిధిలో సొట్టవానిపేట, అక్కివలస, పంతులుపేట, రెడ్డిపేటలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపిని గెలిపించాలని కోరారు. అనంతరం మాట్లాడుతూ పార్టీలు, కులాలు, మతాల కతీతంగా అర్హత ప్రామానికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపికే దక్కిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే వైసిపి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, విజయ్, అత్తులూరి రవికాంత్, సాదు కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కుళాయి నీటిని పడుతున్న రెడ్డి శాంతి

# మోసపూరిత హామీలను నమ్మొద్దు

## పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

ప్రతిపక్షాలు మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మండలంలోని ఇలైపురం, కేరాసింగి పంచాయతీల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారం దక్కించుకోవడానికి ప్రజలను మోసం చేస్తూ మాయమాటలు చెప్పే తెలుగుదేశం పార్టీని నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికలు పెత్తందారులకు, పేదల పక్షాన నిలబడే పార్టీకి జరిగే సమరం వంటిదని అన్నారు. ఈ సమరంలో పేదల పక్షాన అండగా నిలిచే పార్టీకి జైకొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం గత ఐదేళ్లుగా సాగించిన సంక్షేమ పాలనను వివరిస్తూ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని అండగా నిలవాలని కోరారు. కరోనా వంటి కష్టకాలంలోనూ సగటున ప్రతి ఆంధ్రుడికీ ఆర్థికంగా అండదండలు అందించామని అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపిపి ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, జెడ్‌పిటిసి గూడ ఎండయ్య, వైసిపి మండల కన్వీనర్ పల్లి యోగి, ఎస్.ఆదినాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, స్థానిక సర్పంచ్‌లు సిద్దిపాలెం గౌరేష్, పి.ఆదిలక్ష్మి, తెంబూరు ప్రసాదరావు, ఎస్.భాస్కరరావు, కరణం శశిభూషణరెడ్డి పాల్గొన్నారు.

గౌతు శిరీషకు హారతి ఇస్తున్న మహిళలు

# గాలి మాటలు చెప్పను

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష

**పలాస:** ఎన్నికల్లో అధికారం కోసం గాలి మాటలు చెప్పానని, ఇచ్చిన హామీలను తప్పకుండా నేరవేర్చుతానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. కాశీబుగ్గ నర్సిపురంలో శుక్రవారం రాత్రి ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ, చంద్రబాబు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ రైల్వే వంతెన పూర్తి చేసి ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని చెప్పి రెండో సారి శంకుస్థాపన చేశారని అన్నారు. అయినా ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్లలో వంతెన పూర్తి చేసి ప్రజలకు అందిస్తామన్నారు. వేసవికి సంబంధం లేకుండా రోజూ తాగునీరు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపాలిటీలో పది రోజులకు ఒకసారి నీరు సరఫరా చేసేస్తున్నారంటే... వారి పాలన ఏలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో వైసిపి నాయకుల అరాచకాలకు వ్యాపారులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. తనకు ఎమ్మెల్యేగా గెలిపిస్తే వైసిపి నాయకులు చేసిన భూకబ్జాల భూములను తిరిగి భూ యజమానులకు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనకు, ఎంపీ అభ్యర్థి రామ్మోహన్ నాయుడుకు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బిసిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, దానేటి పద్మజీ, మల్లా శ్రీనివాసరావు, సవర రాంబాబు, బి.నాగరాజు, యవ్వారి మోహనరావు పాల్గొన్నారు.

# ఎచ్చెర్లలో వేడెక్కుతున్న రాజకీయం

- ఎచ్చెర్ల సీటును 'బాబు' కావాలనే వదులుకున్నారా?
- 'కళా', కలిశెట్టి' పోటీ తట్టుకోలేకేనా?

ప్రజాశక్తి- రణస్థలం

తనకు మాలిన ధర్మం పనికిరాదన్నది నానుడి... టిడిపి బలమున్న చోట పోటీ చేయకుండా ఆ స్థానాన్ని కూడటి అభ్యర్థి బిజెపి పార్టీకి కేటాయించింది. గెలిచే స్థానాన్ని చంద్రబాబు ఎందుకు వదులుకున్నారు? బిజెపికి ఆ స్థానాన్ని ఎందుకు కట్టబెట్టారు? అనేది ఎచ్చెర్ల నియోజకవర్గం రాజకీయాల్లో ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. జిల్లా రాజకీయాలన్నీ దీని చుట్టూనే తిరుగుతున్నాయి. ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని బిజెపికి కేటాయించడంపై జిల్లా టిడిపిలో చర్చ సాగుతోంది. మెజారిటీ ఓటర్లయిన తూర్పుకాపు సామాజిక తరగతిలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఎచ్చెర్ల నుంచి కిమిడి కళా వెంకటరావును పక్క జిల్లా చీపురుపల్లి అసెంబ్లీ స్థానానికి చంద్రబాబు తరలించారు. దీనిపై తెలుగు తమ్ముళ్లు బయట పడకపోయినా లోలోన గుర్రు మంటున్నారు. అలాగే ఎచ్చెర్ల నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ తరుపున పోటీ చేయడానికి రణస్థలం మండలం వి.ఎన్.పురానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, పొందూరు మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కలిశెట్టి అప్పలనాయుడు కొన్నేళ్లుగా పార్టీ కార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేశారు. ఆయనా ఎచ్చెర్ల అసెంబ్లీ సీటు ఇవ్వకుండా విజయనగరం పార్లమెంట్ సీటు కేటాయించారు. విజయనగరం లోక్‌సభలో ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం తప్ప మిగతా అసెంబ్లీ నియోజకవర్గాలు గజపతినగరం, చీపురుపల్లి, నెల్లిమర్ల, బొబ్బిలి, రాజాం, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఎంపీ సీటుకోసం చాలా ప్రయత్నాలు చేశారు. వారికి కాదని చంద్రబాబు నాయుడు కలిశెట్టి అప్పలనాయుడుకి ఎంపీ సీటు కేటాయించడంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆరు నియోజకవర్గాలకు చెందిన అసెంబ్లీ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు సహకరిస్తే పర్వాలేదు. లేకపోతే విజయనగరం ఎంపీటూ టిడిపి విజయం సాధించడం కష్టమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.



### కూటమిలో ఎచ్చెర్ల చిచ్చు

తెలిసో, తెలియకో, తప్పకో చేసిన తప్పిదం కొన్ని నియోజకవర్గాల విషయంలో మిత్ర ధర్మం బెడిసి కొడుతోంది. సిక్కోలు జిల్లాలో సీట్ల సర్దుబాటు టిడిపి స్థానిక నేతలకు మింగుడు పడటం లేదు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నిర్ణయం ఆయా పార్టీల నేతల్లో చిచ్చు రేపింది. టిడిపికి పూర్తి బలమున్న ఎచ్చెర్లను పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడంతో టిడిపి క్యాడర్ నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. 'టిడిపి అధినేత చంద్రబాబు రాంగ్ స్ట్రాటజీ ఫాలో అయ్యారు. గత ఎన్నికల్లో ఒక్క శాతం ఓట్ షేర్ కూడా లేని బిజెపికి ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని కేటాయించడం ఒక వ్యూహాత్మక తప్పిదం' అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### ఓట్ల బదిలీ జరుగుతుందా!

ఎచ్చెర్ల నియోజకవర్గం ఆది నుంచి టిడిపికి పట్టున్న నియోజకవర్గం. ఇక్కడ నుంచి సీనియర్ నేత కిమిడి కళా వెంకటరావు 2014లో విజయం సాధించారు. ఆ నియోజకవర్గంలో తూర్పుకాపులు ఎక్కువ మంది ఉన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో పురుషులు 1,22,223 మంది, మహిళలు 1,20,819 మంది, జెండర్ ఓటర్లు 14 మంది ఉన్నారు. నియోజకవర్గంలో తూర్పు కాపు ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. లావేరు, రణస్థలం, జి.సిగడాం మండలాల్లో కాపు సామాజిక తరగతి చెందిన అధిక సంఖ్యలో ఉన్నారు. ఎచ్చెర్ల మండలంలో కాళింగ, వెలమ సామాజిక తరగతి చెందిన ఉన్నారు. ఎచ్చెర్ల, రణస్థలం మండలాల్లో సుమారు 15 వేల మంది మత్స్యకార ఓటర్లు ఉన్నారు. లావేరు, జి.సిగడాం మండలాల్లో తెలగ సామాజిక తరగతి ప్రజలు ఉన్నారు.

### అసంతృప్తిలో టిడిపి నాయకులు!

ఎచ్చెర్ల తన సొంత నియోజకవర్గం నుంచి టిక్కెట్ దక్కకపోవడంతో కిమిడి కళా వెంకటరావు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెస్తోంది. పార్టీ ఆదేశించిన మేరకు విజయనగరం జిల్లా చీపురుపల్లిలో పోటీ చేస్తున్న కారణంగా ఆ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న తమ్ముడు కొడుకు నాగార్జునకు అన్యాయం జరిగిందని మదనపడుతూనే ఉన్నారు. కానీ, అధిష్టానం నిర్ణయానికి కట్టుపడాల్సి వస్తోందని వాపోతున్నారు. దీనికంతటికీ కారణం తెలుగు దేశం పార్టీలో ఉన్న కొంత మంది నేతలు దెబ్బ కొట్టినట్లు సన్నిహితుల వద్ద వాపోతున్నట్లు తెలిసింది. అయితే విజయనగరం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న కలిశెట్టి అప్పలనాయుడుకి, ఎచ్చెర్ల నియోజకవర్గం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేస్తున్న ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావుకి సహకరిస్తారా? లేక దెబ్బ కొడతారా? అనే సందేహం ప్రజల్లో వ్యక్తం అవుతుంది.

వైసిపి అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ తూర్పు కాపు సామాజిక తరగతి చెందిన వ్యక్తి కావడంతో అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గంలో ఆయనకు విజయావకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### గట్టి ప్రయత్నాలు

ఎచ్చెర్ల నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు మధ్య పోటీ గట్టిగానే ఉందని అందరూ భావిస్తున్నారు. ఈ నెల 24న కిరణ్ కుమార్ నామినేషన్‌కి ఏంత మంది వచ్చారో... 25న నడుకుదిటి ఈశ్వరరావు నామినేషన్‌కీ అదేస్థాయిలో ప్రజలు హాజరయ్యారు. ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్, వైసిపి నాయకులు 30 వేల ఓట్లు మెజార్టీతో విజయం సాధిస్తామని అంటున్నారు.. కూటమి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు, ఆయన వర్గీయులు ఇటువంటి అవకాశం ఎప్పుడూ రాదని, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎలైగైనా పాగా వేయాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

## కాంగ్రెస్ అభ్యర్థి త్రినాథ్‌బాబు

ప్రజాశక్తి- పలాస

పలాస నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయమని ఇండియా ఫోరం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి మజ్జి త్రినాథ్‌బాబు అన్నారు. మండలంలోని పురుషోత్తపురం, కౌసల్యనగర్ గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీకు తాగునీరు, మూడు మండలాలకు సాగునీరు అందించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు వై.ఎస్.రాజశేఖరరెడ్డి ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఆఫ్‌షోర్ రిజర్వాయరు పూర్తి చేయలేకపోయారని అన్నారు. ఇండియా ఫోరం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆఫ్‌షోర్ రిజర్వాయరు పూర్తి చేస్తామని హామీఇచ్చారు. ఐదేళ్లుగా పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు వంశధార నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే శివారు భూములకు సాగునీరు అందిస్తామన్నారు.

జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటిస్తామని చెప్పారు. మందస ప్రాంతంలోని రిజర్వాయర్లకు గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని, వాటికి మరమ్మతులు చేపట్టి పంట భూములకు సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. హస్తం గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్రి సీతమ్మ యాదవ్, మడ్డు రవికుమార్ యాదవ్, శ్రీను యాదవ్, రాపాక లోకేష్ యాదవ్, విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న మజ్జి త్రినాథ్‌బాబు

# రుణమాఫీ పేరుతో చంద్రబాబు మోసం

## పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

**వజ్రపుకొత్తూరు :** రుణమాఫీ పేరుతో మహిళలను రైతులను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మోసం చేశారని, మళ్లీ అవే మాయమాటలకు నమ్మి మోసపోవద్దని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, పశుసంవర్ధశాఖ మంత్రి అప్పలరాజు అన్నారు. మండలంలోని అనంతగిరి, వంద్రుకుడియా, గరుడుభద్ర, రాజాం పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అవినీతి లేని పారదర్శక పాలన అందించారని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా పథకాలు అందించిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. ఫ్యాన్ గురుపై ఓట్ వేసి తనను ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి ఉదయ్ కుమార్, సర్పంచ్‌లు మల్లేశ్వరస్వామి, ఎంపిటిసి ఉరిటి కామేష్. మరడ భాస్కరరావు, గండేటి జోగారావు, గూడ గిరిజ, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు దువ్వాడ మధికేశ్వరరావు, వైస్ ఎంపిపి వంక రాజు ఆపల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

# అభ్యర్థులకు చెమటలు

ప్రజాశక్తి- టెక్కలి

వేసవి ఉష్ణోగ్రతల తీవ్రత రోజురోజుకు అధికం కావడంతో సాధారణ, మధ్య తరగతి ప్రజలతో పాటు సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులూ చెమటలు పడుతున్నారు. సాధారణంగా చల్లని వాతావరణానికే పరిమితమైన వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారం కోసం గ్రామాల వైపు పరుగులు తీస్తున్నారు. అయితే ఉదయం నుంచి మధ్యాహ్నం 11, మధ్యాహ్నం 4 నుంచి రాత్రి సమయం వరకు ప్రచారం చేపడుతున్నారు. ప్రచారాల్లో చాలా వరకు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని ఓటు అభ్యర్థిస్తున్నారు. అయితే తాము చేసిన అభివృద్ధి ఏమిటో, ఆయా పార్టీలకే ఎందుకు ఓటు వేయాలో అనేది వివరించలేకపోవడం గమనార్హం. కాగా ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోటీ చెమటలు పట్టిస్తుండగా, వేడిమి వాతావరణం మరింతగా అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి.

# ఈసారి మెజారిటీ ఎవరికో?

## 2019 ఎన్నిల్లో టిడిపికి 8 వేలు పైచిలుక

అచ్చెన్నాయుడు

దువ్వాడ శ్రీనివాస్

కిల్లి కృపారాణి

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

మే 13 న జరిగే సాధారణ ఎన్నికల్లో సంతబొమ్మాళి మండలంలో ఎవరికి మెజార్టీ దక్కేనో అంటూ టిడిపి, వైసిపి నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు. 2019లో జరిగిన సాధారణ ఎన్నికల్లో సంతబొమ్మాళి మండలంలో టిడిపికి 8 వేలు పైచిలుక ఓట్లు మెజార్టీ వచ్చింది. దీంతో వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులు సంతబొమ్మళి మండలం వైపు చూస్తున్నారు. సంతబొమ్మాళి మండలంలో 34 పంచాయతీల్లో 73 పోలింగ్ కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో పురుషులు 30,072 మహిళలు 29,823, ట్రాన్స్ జెండర్ 2 కలిపి 59,897 మంది ఓటర్లు ఉన్నారు. 2021 జరిగిన ఎన్నికల్లో 26 సర్పంచ్‌లు, 18 ఎంపిటిసి వైసిపి గెలుచుకుంది. టిడిపి ఎనిమిది సర్పంచ్‌లు, రెండు ఎంపిటిసిలు గెలుపొందింది. అప్పుడు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయమని చంద్రబాబు తప్పుకున్నారు. దీంతో అప్పటి పరిస్థితులు లేవు. కానీ, ఈ మధ్యకాలంలో సంతబొమ్మాళి మండలంలో వైసిసి నుంచి టిడిపిలోకి జోరుగా వలసలు వెళ్తున్నారు. 2021లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి తరుపున వడ్డివాడ, కాకరాపల్లి, చిన్నతుంగాం, చెట్లతాండ్ర, మరువాడ, వడ్డితాండ్ర, ఆరికవలస, తోటాడ పంచాయతీలు గెలుసుకున్నాయి. టిడిపి తరుపున నరసాపురం, గోవిందపురం ఎంపిటిసిలు గెలుసుకున్నారు. ఇటీవల తోటవాడ సర్పంచ్ యర్నాగుల సునీత టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. తాజాగా మర్రిపాడు, యామలపేట సర్పంచ్‌లు వైసిపి నుంచి తిరిగి టిడిపి గూటికి చేరారు. చేరిన ఇద్దరు పరిస్థితి గమనిస్తే... 2020లో మర్రిపాడు సర్పంచ్ టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. 2021లో సర్పంచ్ ఎన్నికల్లో మొదటి నుంచి వైసిపిలో ఉన్న జనపాన దశరథరెడ్డిను కాదని దువ్వాడ శ్రీనివాస్ టిడిపి నుంచి వచ్చిన అట్టాడ రామ్‌ప్రసాద్ భార్య అట్టాడ కల్పనకు మద్దతు తెలపడంతో ఆమె గెలిచారు. దీంతో రశరథరెడ్డి మళ్లీ అచ్చెన్నాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. యామలపేటలో వైసిపి తరుపున గుద్దాయి భాస్కర్ పోటీ చేయగా, రెబల్‌గా మృదిలి సంజీవ్ తల్లి భూలక్ష్మి గెలిచి ఇటీవల చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. గుద్దయ్ భాస్కర్ జనసేనలోకి వెళ్లిపోయారు. అలాగే హనుమంతునాయుడుపేట నుంచి వైసిపి తరుపున కోళ్ల భాస్కరరావు పోటీ చేశారు. ఈ సమయంలో 2020లో టిడిపి నుంచి వైసిపిలోకి చేరిన పాల మహేష్ భార్య వైసిపి రెబల్ అభ్యర్థి పోటీ చేసి గెలిచారు. వైసిపి పార్టీలో మొదటి నుంచి ఉన్న కోళ్ల భాస్కరరావుకి పార్టీలో సరైన గుర్తింపు లేకపోవడంతో టిడిపిలోకి చేరారు. టిడిపికి వెళ్లిపోతారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్‌కు తెలిసినా వారిని బుజ్జగించడం లో విఫలమయ్యారని కార్యకర్తలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. బోరుభద్రకు చెందిన ముద్దపు రమణ వైసిపిలో మొదటి నుంచి ఉన్నారు. స్కూల్ కమిటీ చైర్మన్ పదవి తనకి ఇవ్వకుండా కొత్తగా టిడిపి నుంచి వచ్చిన వారికి స్కూల్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడంతో అతను అసంతృప్తితో టిడిపిలో చేరారు. మలగాం మాజీ సర్పంచ్ పుక్కళ్ల ధర్మరాజు 2019 ఎన్నికల ముందు టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. వైసిపి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా ఎటువంటి గుర్తింపు లేకపోవడంతో మళ్లీ టిడిపికి వెళ్లిపోయారు. వీళ్ల ముగ్గురు మాత్రమే 2019 సాధారణ ఎన్నికల్లో వైసిపికి పనిచేశారు. భావనపాడు మాజీ సర్పంచ్ సైన గురువులు, మర్రిపాడుకి చెందిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ అట్టాడ రామ్‌ప్రసాద్, నౌపడ ఎంపిటిసి మాజీ సభ్యులు బత్సల హరిచంద్రరావు, లింగూడు ఉప సర్పంచ్ పరపటి దానయ్య, మేఘవరం మాజీ సర్పంచ్ వంక సోమేశ్వరరావు, మలగాం ఉప సర్పంచ్ కంది లచ్చయ్య, నరసాపురం మాజీ సర్పంచ్ ఆళ్ల భైరాగితో పాటు చేరిన చోటామోటా నాయకులు 2019లో టిడిపికి పనిచేసిన వారు మళ్లీ టిడిపిలో చేరారు. ఆయా పంచాయతీల్లో టిడిపి ఓట్లు పోలింగ్‌లో ఎటువంటి మార్పు ఉండకపోవచ్చునని అంటున్నారు. 2019 ఎన్నికలకు, 2024 ఎన్నికలకు పోల్చుకుంటే వైసిపికి బలం పెరిగినట్టేనని కొందరు అంటున్నారు. అదిలా ఉంటే... 2019లో వైసిపి లేని బలం 2024కు వచ్చేసరికి 444 గ్రామ వాలంటీర్లు రూపంలో, 25 సర్పంచ్‌లు, 18 ఎంపిటిసిలు, ఎంపిపి, జెడ్‌పిటిసి, పిఎసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, వైస్ ఎంపిపిలు అదనపు బలం పెరిగినా... మెజార్టీ అవకాశాలు ఉండకపోవచ్చు అని అంటున్నారు. కానీ, ఓట్లు శాతం పెరిగే అవకాశం ఉందని మరికొందరు అంటున్నారు. 2019లో సంతబొమ్మాళి మండలంలో టిడిపికి సుమారు 8000 ఓట్ల మెజార్టీ వచ్చింది. 2019 ముందు టిడిపి అధికారంలో ఉంది కాబట్టి అచ్చెన్నాయుడుకు ఆ మెజార్టీ వచ్చి ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి అధికారంలో ఉంది కాబట్టి... కలిసి వచ్చే అవకాశం లేకపోలేదని అంటున్నారు. కరోనా సమయంలోనే కాకుండా నాలుగేళ్లుగా ఎమ్మెల్యే అచ్చం నాయుడు, ఎంపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు గాని ప్రజల్లోకి రాకపోవడం విషయం ప్రజల్లోకి తీసుకుని వెళ్లడంలో వైసిపి విఫలమైందని విమర్శలు ఉన్నాయి. మూలపేట పోర్టు బాధితుల పక్షాన అచ్చెనాయుడు గాని, రామ్మోహన్ నాయుడు గాని పోర్టు బాధితులకు మద్దతు తెలపలేదని పోర్టు బాధితలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2019 తరువాత టిడిపి నాయకులు అచ్చెన్నాయుడుకు చెప్పే వైసిపిలోకి వచ్చినా... వారికి దువ్వాడ శ్రీనివాస్ వైసిపి కండువాలు వేశారని విమర్శలు ఉన్నాయి. 2019 తరువాత వైసిపిలోకి వచ్చిన వారు పార్టీ మారిపోతున్నారని గ్రామస్థాయిలో వైసిపి నాయకులు దువ్వాడ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే వారిని పిలిచి బుజ్జగించడంలో శ్రీనివాస్ విఫలమయ్యారని కార్యకర్తలు అంటున్నారు. 2019లో వైసిపికి మెజార్టీ వచ్చిన పోలింగ్ బూతుల్లో ఇప్పుడు టిడిపికి మెజార్టీ వచ్చే అవకాశాలు చాలా తక్కువ అని అంటున్నారు. టిడిపికి మెజార్టీ వచ్చే బూతుల్లో వైసిపికి మెజార్టీ రాకపోవచ్చు అని అంటున్నారు. కానీ, టిడిపికి మెజార్టీ తగ్గే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదేమైనా ఇరు పార్టీలకు కూడికలు, తీసివేతలు ఎవరికి కలిసి వస్తుందో వేచిచూడాలి.

# కుటుంబ రాజకీయాలను తరిమికొట్టాలి

ప్రజాశక్తి- పొందూరు

ఆమదాలవలస నియోజకవర్గంలో మామా, మేనల్లుడుల కుటుంబ రాజకీయాలను తరిమి కొట్టేందుకు తనకు ఒక్కచాన్స్ ఇవ్వాలని స్వతంత్ర్య అభ్యర్థి సువ్వారి గాంధీ అన్నారు. మండలం కనిమెట్టలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనను ప్రజలు ఆదరించాని ఇంటింటా తిరుగుతూ ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సువ్వారి సువర్ణ, మాజీ ఎంపిపి సువ్వారి దివ్య, మాజీ సర్పంచ్ యతిరాజుల జగన్నాథం, నాయకులు పోతురాజు సూర్యారావు, కె.సాయికుమార్, చింతాడ శివ, ప్రసాద్ పాల్గొన్నారు.

కనిమెట్టలో ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి సువ్వారి గాంధీ

# రవికుమార్ ప్రచారం

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రవికుమార్

ప్రజాశక్తి- పొందూరు

మండలంలో పలు గ్రామాల్లో టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని మలకాం, తండ్యాం, ఎస్ఆర్ఎన్ కాలనీ, బానాం, తానెం, బాపిరాజు పేట, లక్ష్మీపేట, దల్లిపేట, బాపిరాజుపేట, రెడ్డిపేట, కృష్ణాపురం, కొంచాడ, చిన్న కొంచాడ, లుట్ట పేట, యాగాటిపేట, లైదాం, కొల్లిపేట తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వాన్ని గెలుపొందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పి.రామ్మోహన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్, కె.సత్యనారాయణ, శంకర భాస్కర్, ఎ.రాము, బి.గిరి, రఘురాంరెడ్డి, అనంత రామకృష్ణ, ఎ.శ్రీను, కె.వెంకటరమణ, శ్రీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'సూపర్ సిక్స్'పై ప్రచారం

ఆమదాలవలస : ఇంటింటా ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

అప్పుల కుప్పగా మారిన రాష్ట్రాన్ని ప్రజలే రక్షించుకోవాలని మండల టిడిపి నాయకులు నూక రాజు, తమ్మినేని చంద్రశేఖర్, సుజాత అన్నారు. శుక్రవారం మండలంలోని కట్యాచార్యులపేట, హనుమంతపురంలో శంఖారావం కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల పోస్టర్లను ఇంటింటికి పంపిణీ చేస్తూ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పునర్నిర్మాణం కోసం టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఏర్పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన రామ్మోహన్ నాయుడు, రవికుమార్‌లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బొడ్డేపల్లి గోరిపతి, లక్ష్మీనారాయణ, తమ్మినేని అమర్నాథ్, సనపల చెల్లం నాయుడు, చేపేన సత్తిరాజు, నేతింటి జ్యోతీశ్వరరావు, గొండు రమణ, రవి, బెండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**బూర్జ:** మండలంలో అయ్యవారిపేట, పిఎల్ దేవి పేట గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను టిడిపి, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వి.సీతారాంబాబు నాయుడు, కె.నాగేందర్ ఆధ్వర్యంలో మహిళలకు వివరించారు. కార్యక్రమంలో రమేష్ బాబు, ఎంపిటిసి, విక్రం, కె.జైరామ్, మండల టిడిపి ఉపాధ్యక్షులు పి.కన్నం నాయుడు, పీరుకట్ల ప్రభాకరరావు పాల్గొన్నారు.

**శ్రీకాకుళం రూరల్:** వైసిపికి కాలం చెల్లిపోయిందని మాజీ ఎంపిపి గొండు జగన్నాధరావు అన్నారు. మండలం కిల్లిపాలెం పంచాయితీ కునుకుపేటలో శుక్రవారం ముద్దాడ కృష్ణమూర్తి, కునుకు కన్నయ్య, కునుకురాము, నక్క కృష్ణ, రెడ్డి రమణమూర్తి, రెడ్డి జ్యోతి, రెడ్డి రాజబాబు, మూకల శ్రీను ఆధ్వర్యంలో సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యేగా గొండు శంకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూర్జ : ఉపాధి కూలీలకు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తున్న రాజు

**నందిగాం:** మండలంలోని మర్లపాడులో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పి.అజయ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎం బాలకష్ట డి శ్రీనివాసరావు ఎస్ జానకిరామ్ కే తాతయ్య తదితరులు ఉన్నారు

**నందిగాం:** మండలంలోని మర్లపాడులో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పి.అజయ్‌కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎం బాలకష్ట డి శ్రీనివాసరావు ఎస్ జానకిరామ్ కే తాతయ్య తదితరులు ఉన్నారు

## ఐదు నామినేషన్లు తిరస్కరణ

ప్రజాశక్తి- రణస్థలం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శుక్రవారం జరిగిన పరిశీలనలో డమ్మీ అభ్యర్థులతో సహా ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించ బడ్డాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి తెలిపారు. మొత్తం 17 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా తిరస్కరణ తర్వాత 12 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. కరిమజ్జి రమేష్ (భారత జాతీయ కాంగ్రెస్), కొత్తకొట్ల సింహాద్రినాయుడు (భారత జాతీయ కాంగ్రెస్), గొర్లె పరిమళ (బిజెపి), నడుకుదిటి రజని (బిజెపి), నేతల ఈశ్వరరావు (ఇండిపెండెంట్) నామినేషన్లు తిరస్కరించబడినట్లు తెలిపారు.

## పరీక్షా కేంద్రం మంజూరు

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పరీక్షా కేంద్రం మంజూరైనట్లు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ఉదయలక్ష్మి ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ పొందూరు కళాశాలకు ఈ పరీక్షా కేంద్రాన్ని మంజూరు చేసిందన్నారు. అంబేద్కర్ యూనివర్సిటీ ఇచ్చిన ఆదేశాల మేరకు పొందూరులో డిగ్రీ రెండవ, నాల్గవ సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 29 నుంచి మే 16 వరకు జరగనున్నాయని తెలిపారు. పరీక్షలకు తగు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. పరీక్షా కేంద్రం మంజూరుతో విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుందన్నారు.

యశోదకు సాయం అందజేస్తున్న డేవిడ్

## ఎన్‌టిఆర్ అభిమానుల చేయూత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నిరుపేద కుటుంబానికి చెందిన సుభాషిణి కుమార్తె యశోద గత కొన్నేళ్లుగా దీర్ఘ కాళిక వ్యాధితో బాధపడుతోంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరిన తర్వాత ఆమెకు ఈ వ్యాధి బయటపడింది. వైద్యం అందించడానికి ఆర్థికంగా స్తోమత సరిపోక అవస్థలు పడుతున్న ఆ కుటుంబానికి ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అండగా నిలిచారు. సంఘం ప్రతినిధి మాదారావు డేవిడ్ ఆధ్వర్యాన యశోదకు అవసరమైన ఆక్సిజన్ కాన్‌సన్‌ట్రేటర్ కోసం రూ.30 వేలు ఆర్థికసాయం శుక్రవారం అందజేశారు. ఆమె ప్రస్తుతం రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

వినూత్న ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

## టిడిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి- సరుబుజ్జిలి

మండలంలోని షలంత్రిలో టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం బాబుని మళ్లీ రప్పిద్దాం అని నూతన ప్రచార కార్యక్రమానికి టిడిపి నాయకులు శ్రీకారం చుట్టారు. టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి శివ్వాల సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు అంబల్ల రాంబాబు ఆధ్వర్యంలో ప్రచార ఫ్లెక్సీలతో గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పల్లి సురేష్, తర్లాడ సురేంద్ర, లావేటి పూర్ణారావు, కె.వెంకటరావు, కె.సూర్యనారాయణ, ఎం.రామారావు, తాడేల రాజారావు, గురువు తిరుమలరావు పాల్గొన్నారు.

## టయోటా కిర్లోస్కర్ టి-గ్లోస్ ఆవిష్కరణ

**శ్రీకాకుళం:** తమ 'కస్టమర్-ఫస్ట్' ఫిలాసఫీకి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రైవేట్ లిమిటెడ్ (టికెఎం) శుక్రవారం తమ విప్లవాత్మక కార్ కేర్ బ్రాండ్, 'టి గ్లోస్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది, ఇది కార్ల డిటైలింగ్ ప్రపంచంలోకి బ్రాండ్ యొక్క ముందడుగును సూచిస్తుంది. మే 1 నుంచి భారతదేశంలో ప్రతి అధీకృత టొయోటా డీలర్‌షిప్ వద్ద 'టి గ్లోస్' ట్రీట్మెంట్స్ అందించబడతాయి. ఇది అత్యంత ప్రొఫెషనల్ పద్ధతిలో డెలివరీ చేయబడిన నాణ్యమైన కార్ కేర్ సొల్యూషన్‌లను అనుకూలమైన యాక్సెస్‌ను కస్టమర్‌లకు అందిస్తుంది. కార్ల తయారీ పరిశ్రమలో మొట్ట మొదటిసారిగా 'టి గ్లోస్' బ్రాండ్ కింద వాహనం యొక్క రూపాన్ని లోపల, వెలుపల మెరుగుపరచడానికి క్యూరేటెడ్ సేవలను టికెఎం అందిస్తుంది. అధిక నాణ్యత కలిగిన మెటీరియల్‌ని మాత్రమే కాకుండా, వెలుపల, లోపలి భాగాలతో సహ వాహనం యొక్క సౌందర్యం, జీవిత కాలం నిర్ధారించే రీతిలో ప్రొఫెషనల్ పద్ధతిలో సేవలు అందించబడతాయని నిర్ధారించడానికి అత్యంత నైపుణ్యం, శిక్షణ పొందిన ప్రొఫెషనల్‌చే సేవలు అందించబడతాయి. ఈ సందర్భంగా పెద్దపాడు రోడ్‌లో ఉన్న లీలాకృష్ణ టొయోటా షోరూంలో వర్చువల్ సమావేశం ద్వారా టొయోటా కిర్లోస్కర్ మోటర్ యొక్క సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ 'టి గ్లోస్'ను ఆవిష్కరించినందుకు తాము సంతోషిస్తున్నామని, ఇది 'కస్టమర్-ఫస్ట్' ఫిలాసఫీకి టొయోటా కిర్లోస్కర్ మోటర్ యొక్క అచంచలమైన నిబద్ధతను నొక్కిచెప్పే వినూత్న పరిశ్రమలో మొదటి వెంచర్ అన్నారు. నాణ్యమైన వాహన నిర్వహణకు ప్రాధాన్యతనిచ్చే కార్ల యజమానులు పెరుగు తున్న ట్రెండ్‌ని మేము చూస్తున్నామని, 'టి గ్లోస్' కార్లను అద్భుతమైన స్థితిలో ఉంచడంలో సహాయపడటం ద్వారా అవసరాలను తీర్చడానికి రూపొందించ బడిందన్నారు.

చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

## చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని పూజారిపేటలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నేతాజీ యూత్ సహకారంతో కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ నిత్యం కొనసాగుతుందన్నారు. పూజారిపేట ప్రధాన రహదారిలో పోస్టాఫీస్, రిజిస్టర్ ఆఫీస్, తహశీల్దార్ కార్యాలయం, ఎపిఒ, ఎపిఎం, సబ్ ట్రెజరీ వంటి కార్యాలయాల పని నిమిత్తం ప్రతిరోజు వందల సంఖ్యలో పాదచారులు ప్రయాణిస్తుంటారని అటువంటి వారిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతాజీ యూత్ సభ్యులు ప్రశాంత్, భార్గవ్, లక్ష్మణ్, అనంత రామకృష్ణ, హరీష్, తేజ, రవి, పవన్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఓటు హక్కు ప్రాధాన్యతపై కలిగి ఉండాలని వెలుగు ఎపిఎం ప్రసాదరావు అన్నారు. అందరికీ నమస్తే సార్, మన ఇచ్ఛాపురంలో భాగంగా స్థానిక ఆదిత్య, స్వర్ణభారతి విద్యా సంస్థల కళాశాలల గోడలపై ఓటు హక్కు ప్రాధాన్యతపై పోస్టర్లను శుక్రవారం అంటించారు.

## మూడు నామినేషన్లు తిరస్కరణ

**టెక్కలి :** టెక్కలి నియోజకవర్గంలో శుక్రవారం నామినేషన్లను పరిశీలించారు. ఇందులో మూడు నామినేషన్లు తిరస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ తెలిపారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కింజరాపు అచ్చెన్నాయుడు తరుపున ఆయన భార్య కింజరాపు మాధవి వేసిన రెండు సెట్లు నామినేషన్లు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కిల్లి కృపారాణి తరుపున ఆమె కుమారుడు విక్రాంత్ వేసిన ఒక సెట్ నామినేషన్ తిరస్కరించినట్లు చెప్పారు.

## జెఇఇ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంకులు

**పోలాకి:** ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో నరసన్నపేట, పోలాకి మండలాలకు చెందిన చింత సతీష్ కుమార్, పాలబోయిన ప్రణయ్ ఉత్తమ ర్యాంకులు సాధించారని ఎజిఎం ఎ.రమేష్ తెలిపారు. ఈ మేరకు నరసన్నపేట కళాశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి శుక్రవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరు విశాఖ పట్నం నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారని తెలిపారు. వీరికి డిజిఎం హనుమంతురావు, ఎజిఎం ఐ.రమేష్, ప్రిన్సిపాల్ ఎ.రమేష్ అభినందనలు తెలిపారు.

సంతోష్‌కుమార్

ప్రణయ్

## గోవిందరావు ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలోని పెద్దలక్ష్మీపురం, గంగరాజుపురం పంచాయతీ టిడిపి నాయకులను టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు శుక్రవారం ఆత్మీయంగా కలిశారు. ముందుగా పెద్దలక్ష్మీపురానికి చెందిన మాజీ సర్పంచ్ బూర్ల లలిత కుమారి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు మడపాల సీతారాం, గంగరాజుపురానికి చెందిన మాజీ సర్పంచ్ వాకాడ గంగారత్నం, పెద్దజగన్నపురానికి చెందిన సోషల్ మీడియా కన్వీనర్ ఒట్టుకూల చక్రీలను కలిశారు.

సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ గంగారత్నం

# పది నామినేషన్లు ఆమోదం

ప్రజాశక్తి- పలాస

సార్వత్రిక ఎన్నికల్లో పలాస నియోజకవర్గంలో గురువారం నామినేషన్ దాఖలు ఆఖరు తేది కాగా, శుక్రవారం దాఖలైన నామినేషన్ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్ నాయక్ వాటిని పరిశీలించారు. అనంతరం పది మంది నామినేషన్లను ఆమోదించామని తెలిపారు. ఆమోదించిన నామినేషన్లలో వైసిపి నుంచి డాక్టర్ సీదిరి అప్పలరాజు, టిడిపి నుంచి గౌతు శిరీష, కాంగ్రెస్ పార్టీ నుంచి మజ్జి త్రినాథ్‌బాబు, జైభారత్ నేషనల్ పార్టీ నుంచి గెద్దం అనీల్ రాజ్, కమ్యూనిస్టు పార్టీ నుంచి పోతనపల్లి కామేశ్వరరావు, భారత చైతన్య యువజన పార్టీ నుంచి మోటూరు అప్పలరాజు, బహుజన సమాజ్ పార్టీ నుంచి నగరి శ్రీనివాసరావు, స్వతంత్ర అభ్యర్థులుగా తెలగవలస జయరాం, దట్టి

నామినేషన్లను పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్ నాయక్

వరలక్ష్మి, కామి వెంకటరమణమూర్తిల నామినేషన్లను ఆమెదించామని ఆర్‌ఒ చెప్పారు. అయితే గౌతు శిరీష అదనంగా రెండు సెట్లు, సీదిరి అప్పలరాజు అదనంగా మూడు సెట్లు, గౌతు శివాజీ ఒకటి, మజ్జి త్రినాథ్‌బాబు అదనంగా ఒకటి, మజ్జి శ్రీదేవి ఒకటి నామినేషన్లు వేశారని అన్నారు. అందులో గౌతు శిరీష, మజ్జి త్రినాథ్‌బాబు, సీదిరి అప్పలరాజుకు ఆయా పార్టీల నుంచి బి-ఫామ్ పత్రాలను సమర్పించగా, మిగిలిన వాటికి బి-ఫామ్ పత్రాలు ఇవ్వకపోవడంతో నామినేషన్లు తిరస్కరించామని చెప్పారు. అలాగే బమ్మిడి శ్రీనివాసరావు ఇండిపెండెంట్‌గా నామినేషన్ చేశారని, అందులో పూర్తిస్థాయిలో పత్రాలు పూర్తి చేయకపోవడంతో నామినేషన్ తిరస్కరించినట్లు తెలిపారు.

వైసిపి కండువా వేస్తున్న రెడ్డి శాంతి

## శాంతి సమక్షంలో వైసిపిలో చేరిక

ప్రజాశక్తి- కొత్తూరు

మండలంలోని మెట్టూరు బిట్-1కు చెందిన ఉప సర్పంచ్ గొర్లె తేజావతి, సురేష్, బి.నేతాజీ, ఎస్.రాజశేఖర్, బర్రిపేటకు చెందిన రౌతు సోమేశ్వరరావు, ఎ.శేషగిరి, కృష్ణారావులు టిడిపిని వీడికి వైసిపిలోకి శుక్రవారం చేరారు. వీరికి ఎమ్మెల్యే రెడ్డి శాంతి తన క్యాంప్ కార్యాలయంలో వైసిపి కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్ ప్రతినిధి ఎం.చక్రపాణి, బుర్లె శ్రీను, ఎస్.బాలాజీ, రమేష్, బి.రమేష్, బి.ఉమాశంకర్‌లు పాల్గొన్నారు.

టిడిపి కండువా వేస్తున్న గోవిందరావు

## టిడిపిలో పలువురు చేరిక

**కొత్తూరు :** మండలంలోని గురండి పంచాయతీ దాసరథీపురానికి చెందిన జెన్నాన వెంకటరావు, నార గోవిందరావు, గేదెల విశ్వనాథం, బంకి నరాయనప్ప, నగరికటకం ధర్మారావుతో పాటు 50 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. వీరికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి గోవిందరావు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అగతముడి అరుణ్‌కుమార్, మాధవరావు, వై.దాస్‌నాయుడు, కమలాకర్, దశరథరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ భరత్ నాయక్

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి

ప్రజాశక్తి- పలాస

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ భరత్ నాయక్, డిఎస్‌పి నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెదంచలలో శుక్రవారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ జరిగే సమయంలో గొడవలు పడవద్దన్నారు. ప్రశాంతంగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.ఎస్.వి.ఎస్.నాయుడు, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపిలోకి వలసల జోరు

టిడిపిలోకి ఆహ్వానిస్తున్న రమణమూర్తి

ప్రజాశక్తి- పోలాకి

టిడిపిలోకి జోరుగా వలసలు వస్తున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి బగ్గు రమణమూర్తి తెలిపారు. మండలంలోని పలువురు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. వీరికి నరసన్నపేట టిడిపి కార్యాలయంలో పార్టీ కండువా కప్పి సన్మానించారు. మండలంలోని చెల్లాయివలస పంచాయతీ నుంచి యాట్లబసివలస నీటి సంఘం మాజీ అధ్యక్షుడు, వైసిపి నాయకులు సంతిరావు రామన్న, అంబీరుపేట నుంచి సుమారు 80 కుటుంబాలు టిడిపిలోకి చేరారు. అలాగే ఉరజాం ఎంపిటిసి మాజీ సభ్యులు కిల్లి మోహనరావు, వార్డు సభ్యులు సంపతిరావు వాసుదేవరావురాజు, రోణంకి తిరుపతిరావు, బొడ్డేపల్లి శ్రీనివాసరావుతో పాటు 50 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ ఎంపిపి తమ్మినేని భూషణ్‌రావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు రోణంకి కృష్ణంనాయుడు, మాజీ సర్పంచ్ లుకలాపు రాంబాబు, సురపు నారాయణ్‌దాసు, మెండ మోహనరావు, మళ్ల ఎర్రన్నాయుడు, పూడి భగీరథ, కూర్మారావు పాల్గొన్నారు.

## టిడిపి గెలుపునకు కృషి

ప్రజాశక్తి- పలాస

వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలని అభ్యర్థి గౌతు శిరీష అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో వజ్రపుకొత్తూరు మండలం గరుడభద్రకు చెందిన వైసిపి నాయకులు శుక్రవారం టిడిపిలోకి చేరారు. వీరికి గౌతు శిరీష టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్దాన ప్రాంతంలో జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మంత్రి సీదిరి అప్పలరాజు ఐదేళ్లలో జీడి రైతులను పట్టించుకోలేదని, ఉన్న పిక్కల ధర ఏడాది ఏడాదికి తగ్గిపోయిందని అన్నారు. టిడిపి హయాంలో బస్తా రూ.14 వేలు ఉంటే... వైసిపి ప్రభుత్వంలో రూ.8 వేలుకు పడిపోయిందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కొల్లి వరలక్ష్మి, కొల్లి మల్లేశ్వరరావు, కొల్లి ఈశ్వరరావు, కొల్లి ఢిల్లీశ్వరి, కొల్లి జయమ్మ, రాపాక మాధవరావు, రాపాక

టిడిపి కండువా వేస్తున్న గౌతు శిరీష

మహాలక్ష్మి, రాపాక మౌనిక, రాపాక మోహనరావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు, పంచాయతీ అధ్యక్షుడు మురిపింటి నారాయణ, కొనేరి ఆదినారాయణ, కొనారి గణపతి, మురిపింటి అఖిల్ పాల్గొన్నారు.

**మందస మండలం నుంచి...**

స్థానిక టిడిపి కార్యాలయంలో శిరీష సమక్షంలో మందస మండలం కుంటికోట పంచాయతీ మాజీ సర్పంచ్ కొండల తిరుపతిరావు స్వచ్ఛందంగా తన అనుచరులతో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. శిరీష టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు మార్గదర్శి కామరాజు

ప్రజాశక్తి- సోంపేట

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు మార్గదర్శిగా కామరాజు మాస్టారు నిలుస్తారని ఈ ప్రాంత ప్రజల గుండెల్లో నమ్మకమైన స్థానాన్ని పొందారు నడుమూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగావిధులు నిర్వహిస్తున్న గొర్లె కామరాజు మాస్టారు. ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు. సోంపేట మండలం మామిడిపల్లికి చెందిన జానకి నగర్లో తల్లిదండ్రులు గున్నమ్మ, జానకి రామయ్య దంపతులకు ఆరో కుమారుడిగా జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం సిరిమామిడిలో జరిగింది. 4 నుంచి ఏడో తరగతి వరకు మామిడిపల్లి ఉన్నత పాఠశాలలో, 8 నుంచి పదో తరగతి వరకు

కామరాజు, హెచ్‌ఎం

జి.ఆర్.పురంలో విద్యాభ్యాసం కొనసాగించారు. సోంపేట ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్, అనకాపల్లిలో డిగ్రీ పూర్తిచేశారు. ఏలూరు సిఆర్ రెడ్డి కళాశాలలో బిఇడి పూర్తి చేసిన ఆయన 1989లో మందస మండలం గెడ్డ ఊరులో మొదటిసారిగా ఉపాధ్యాయుడిగా చేరారు. ఎస్‌జిటిగా ఉపాధ్యాయ ప్రయాణం మొదలు పెట్టిన ఆయన తరువాత జి.ఆర్.పురం ఎర్రముక్కాములలో పనిచేశారు. అనంతరం 2001లో ఉద్యోగోన్నతిపై మందస మండలం బాహడపల్లిలో లెక్కలు స్కూల్ అసిస్టెంట్‌గా చేరారు. అనంతరం 2009లో మామిడిపల్లి పాఠశాలలో 2017లో హరిపురం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేశారు. అక్కడి నుంచి 2021లో తిరిగి మామిడిపల్లి పాఠశాలలో హెచ్‌ఎంగా చేరారు. 2021 మార్చిలో బదిలీపై నడుమూరు పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా వచ్చారు. ప్రస్తుతం అక్కడే విధులు నిర్వహిస్తూ ఈ నెల 30న ఉద్యోగ విరమణ చేయనున్నారు.

**కుటుంబ నేపథ్యం**

కామరాజు మాస్టారుకి భార్య కళావతి, ఇద్దరు కుమారులు మోతీలాల్, జవహర్‌లాల్ ఉన్నారు. మోతీలాల్ సీనియర్ ఇంజినీర్‌గా పనిచేస్తుండగా, జవహర్‌లాల్ మండలంలోని కొర్లాంలో సచివాలయ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు.

అవార్డును అందుకుంటున్న జయరాజ్

## ఉత్తమ డివిజన్‌గా టెక్కలి

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

రాష్ట్రస్థాయిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి పశు సంవర్ధకశాఖలో 45 డివిజన్లలో ఉత్తమ డివిజన్‌గా అన్ని లక్ష్యాలను సాధించడంలో టెక్కలి డివిజన్ మొదటి స్థానంలో నిలిచిందని పశుసంవర్ధక శాఖ ఎడి జయరాజ్ శుక్రవారం తెలిపారు. ఇందులో ప్రధానంగా కృత్రిమ గర్భ ఇంజిక్షన్లు, దూడలు పుట్టు, సంకరజాతి దూడల పుట్టుక, పశుబీమా, పశు గ్రాసాల సాగు వివిధ పథకాలకు సంబంధించి మంచి అభివృద్ధి కనబరిచామని అన్నారు. దీనికి గాను డివిజనల్ ఉప సంచాయకులు వి.జయరాజు రాష్ట్ర ప్రస్తుత సంవర్ధశాఖ శాఖ డైరెక్టర్ విజయవాడలో లబ్బీపేటలో మెడిటోరియస్, అవార్డు అందజేశారని అన్నారు. డివిజన్‌లోని 16 మండలాల ఎడిలు, డాక్టర్లు, పారావేటర్ నేరియన్స్, ఆఫీస్ సిబ్బంది, పశువైద్య సహాయకులు, గోపాలమిత్రులు, అభ్యుదయ రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ర్యాలీ విజయవంతంపై ధన్యవాదాలు

విజయ

**ఇచ్ఛాపురం :** గురువారం వేసిన నామినేషన్ ర్యాలీని విజయవంతం చేసిన ఇచ్ఛాపురం నియోజకవర్గ వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మండుటెండను లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బి-గ్రేడ్

**ఇచ్ఛాపురం:** ఈ నెల 19, 20 తేదీల్లో ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళా శాలను నాక్ బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో బి-గ్రేడ్ మంజూరు చేసింది. తమ కళాశాల బి-గ్రేడ్‌లోకి రావడంపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాబిన్ కుమార్‌పాడి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు దుర్యోధన, సంతోష్‌కు మార్, శివకుమార్, త్రిపాఠి, నాగేశ్వరరావు, లోకేష్, రాధ, బృందావనం, వరప్రసాద్, మోహనరావు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన కెజిబివి విద్యార్థులు

## కెజిబివి విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి- నందిగాం

ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించారని మండలంలోని మదనాపురంలో ఉన్న కెజిబివి ఎస్‌ఒ కొత్తపల్లి జ్యోతి తెలిపారు. ఈ మేరకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కెజిబివిలో శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 44 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, అందరూ ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. శతశాతం ఉత్తీర్ణత సాధించి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రశంసలు పొందిన పాఠశాలగా పేరుగాంచిందన్నారు. టింకి 547 మార్కులతో ప్రథమ, రోనంకి లిఖిత 529 మార్కులతో తృతీయ, బొమ్మాలి హాసిని 527 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారని అన్నారు. శతశాతం ఉత్తీర్ణతకు కృషి చేసిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

ర్యాంకులు సాధించిన విద్యార్థులు

## 'కాకినాడ ఆదిత్య' విద్యార్థుల సత్తా

**ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్**

దేశవ్యాప్తంగా గురువారం ప్రకటించిన జెఇఇ మెయిన్స్ 2024 ఫలితాల్లో నగరంలోని కాకినాడ ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారు. బమిడి పాటి స్వర్ణశ్రీ 99.35 శాతంతో జాతీయ స్థాయిలో 1467 ర్యాంకు సాధించగా ప్రవల్లిక 99.26 శాతంతో 1750 ర్యాంకు సాధించారు. వీరితో పాటు జర్జాన రాజ్ గిరీష్ 2392, జర్జాన రాజ్ గౌతం 3324, చింతగాడ దివ్యశ్రీ 6219, పెద్దిన శరణ్య 8505, దివ్యాంక పాండే 17867, కోటిపల్లి అమృత 25144, పట్నాయకుని ప్రవీణ్ కుమార్ 26853, సారిపల్లి జాబిలి 43029 ర్యాంకులు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ ఢిల్లేశ్వరరావు అభినందించారు.

ఉపాధి కూలీలకు పథకాలను వివరిస్తున్న అన్నాజీరావు

## కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన

**సరుబుజ్జిలి:** కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సనపల అన్నాజీరావు అన్నారు. శుక్రవారం మండలంలోని డకరవలస, సుభద్రాపురం, పెద్ద మతలబుపేట, చిన్న మతలబుపేట, సిద్ధాంతం, శాస్త్రులపేటలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత పాలకులు అభివృద్ధిని పట్టించుకోకుండా వారి స్వలాభం, స్వప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం మతలబుపేటలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపిపి బొడ్డేపల్లి గోవింద గోపాల్, కాంగ్రెస్ నాయకులు లఖినేని నారాయణరావు, బస్వా షణ్ముఖరావు, బొడ్డేపల్లి కోదండరావు, వెంకటరమణ, లఖినేని సునీల్ కుమార్, శ్రీనివాసరావు, అప్పారావు పాల్గొన్నారు.

## నేడు రవికుమార్ రోడ్ షో

**పొందూరు:** మండలంలో పలు గ్రామాల్లో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కూన రవికుమార్ శనివారం రోడ్డుషోలో పాల్గొంటారని టిడిపి మండల అధ్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్ తెలిపారు. మండలంలోని ఉదయం 8 గంటల నుంచి కేశవదాసుపురం, భగవాన్‌దాసుపేట, నరసాపురం, నందివాడ, వావిలపల్లి పేట, ఇల్లయ్యగారిపేట, కోటిపల్లి, మజ్జిలిపేట, విఆర్. గూడెం, పిల్లలవలస, ధర్మపురంలో రోడ్డుషో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రోడ్డుషో కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

## నామినేషన్ల పరిశీలన పూర్తి

**ఆమదాలవలస :** నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ నామినేషన్ల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 18 నుంచి 25 వరకు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో 19 మంది అభ్యర్థులు 31 నామినేషన్ల పత్రాలను వేయడం జరిగిందన్నారు. వీటిలో తమ్మినేని వాణిశ్రీ, తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్, సనపల సుజాత నామినేషన్లను తిరస్కరించడం జరిగిందన్నారు. 16 మంది అభ్యర్థుల నామినేషన్లను మాత్రమే పరిగణలోకి తీసుకోవడం జరిగిందని రిటర్నింగ్ అధికారి నవీన్ తెలిపారు.

# రజకులకు అండగా ఉంటా

**ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న నినాదంతో పుట్టిన టిడిపి అన్నివర్గాలకు అండగా ఉంటుందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్ పేర్కొన్నారు. నియోజక వర్గంలో రజకుల అభివృద్ధికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి రజక సోదరులతో ఆత్మీయ కలయిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు, రజక సోదరులు తమ ఇబ్బందులను శంకర్ దృష్టికి తీసుకువచ్చారు. తమకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. కులవృత్తిని కొనసాగించేందుకు సరైన వసతులు కరువయ్యాయన్నారు. నగరంలో దాదాపు అన్ని సామాజిక తరగతులకు కమ్యూనిటీ భవనాలు ఉన్నాయని, తమకు ఒక భవనం కేటాయిస్తే శుభకార్యాలు, సమావేశాలకు అనువుగా ఉంటుందని కోరారు. రజకుల సమస్యలు, ఇబ్బందులను గుర్తించిన శంకర్ వారి అభ్యర్థనకు సానుకూలంగా స్పందించారు. రజకులకు

గొండు శంకర్‌ను సత్కరిస్తున్న రజక సంఘ నాయకులు

పూర్తిస్థాయిలో సంక్షేమ ఫలాలు అందేవిధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. వారి సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు ప్రోత్సాహం అందిస్తానని చెప్పారు. నగరంతో పాటు నియోజకవర్గంలో అనువైన ప్రాంతాల్లో దోభీ ఘాట్లను ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా నగరంలో రజక సామాజిక భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. సమావేశంలో జిల్లా రజక సామాజిక సంఘ ప్రెసిడెంట్ సతివాడ ధర్మారావు, పట్టణ రజక సంఘం అధ్యక్షుడు కింతలి రాము, వాడాడ రాము, కింతల కొండలరావు, నవరత్నం, ఎస్.అప్పారావు, సింగు రామారావు, కొర్ను రామారావు, కొర్ను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఊకతో వాహనదారుల అవస్థలు

**ప్రజాశక్తి- పొందూరు**

రైస్‌మిల్లు పక్కన గల ధాన్యం ఊక రహదారిపైకి ఎగురుతూ కనిపిస్తున్న ఈ దృశ్యం మండలం తోలాపి గ్రామ సమీపంలోనిది. రైస్‌మిల్లులో ధాన్యం ఆడితే వచ్చిన ఊక రక్షణగోడ లేకపోవడంతో రహదారిపైకి ఎగురుతుంది. దీంతో నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెద్దఎత్తున గాలి వీస్తుండడంతో ఆ ఊక వాహనదారుల కంటిలో పడుతుందని, దీంతో ప్రమాదాల బారినపడే అవకాశం ఉందంటూ వాహనదారులు వాపోతున్నారు. ఊక రహదారిపైకి ఎగరకుండా రక్షణ

తోలాపి వద్ద రహదారి పైకి ఎగురుతున్న ధాన్యం ఊక

గోడను నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

# నిర్లక్ష్యంతో ప్రమాదాలు

కొల్లివలస జంక్షన్ సమీపంలో వెదురు బొంగులు తీసుకువెళ్తున్న ఆటో

**ప్రజాశక్తి- బూర్జ**

పాలకొండ-శ్రీకాకుళం ప్రధాన రహదారిపై ఆటోల్లో వెదురు కర్రలు, సిమెంట్ స్తంభాలు, ఇనుప గజాలు వంటివి రవాణా చేస్తున్నారు. అయితే ఆటోల్లో వెనుక భాగానికి గజాలను, సిమెంట్ స్తంభాలను, వెదురు కర్రలను విడిచిపెట్టడంతో పలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పలు గ్రామాల వద్ద రహదారి గోతులమయంగా తయారయింది. ఇప్పటికే పలు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో ఆటోలు గోతులను తప్పించబోయి పక్కకు వెళ్లే సమయంలో వెనుక వస్తున్న వాహనాలకు తగిలి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆటో నడిపే వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వెనుకవైపు గజాలను విడిచిపెట్టేటప్పుడు ఎర్రగుడ్డ కట్టాలని లేదా తాళ్లతో కట్టాలని ఆటో డ్రైవర్లకు తెలియజేయాలని లేనిపక్షంలో వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం వలన పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పెద్దపేట జంక్షన్ వద్ద ఆటోలో తీసుకువెళ్తున్న ఇనుప రాడ్లు

## పింఛన్ల పంపిణీలో మోడీ, చంద్రబాబు కుట్ర

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

**ప్రజాశక్తి- లావేరు**

రాష్ట్రంలో పేదలు, వితంతువులు, వృద్ధులు, వికలాంగులకు వాలంటర్ల ద్వారా పింఛన్లు అందనివ్వకుండా పిఎం నరేంద్రమోదీ, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడులే కుట్ర పన్ని వారందరికీ ఇబ్బందులు చేశారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కొత్తకుంకాం, పాతకుంకాం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి హయాంలో చంద్రబాబు ప్రజలకు అటువంటి పథకాలు, కార్యక్రమాలు చేయకుండా ప్రజలకు తీవ్ర అన్యాయం చేసి ఇప్పుడు తమ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఓర్వలేక లేనిపోని కుట్రలు పన్నుతున్నారన్నారు. మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు, ఎంపిటిసి శివ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలో మహిళాభివృద్ధి

**ఆమదాలవలస:** టిడిపి అధినేత, మహిళా పక్షపాతి నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే మహిళలు అన్ని రంగాల్లో సంపూర్ణ అభివృద్ధి సాధించారని పొందూరు మాజీ ఎంపిపి కూన ప్రమీల అన్నారు. శుక్రవారం పురపాలక సంఘంలోని 16వ వార్డు పరిధిలో డాబాల వారివీధి, లక్ష్మీనారాయణ క్వార్టర్స్, మార్కెట్ వీధి, వరదవారి క్వార్టర్స్ ప్రాంతాల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీతా సాగర్, పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు బోయిన సునీత ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి డ్వాక్రా సంఘాల సృష్టికర్త చంద్రబాబును మళ్లీ గెలిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో బాబు అధికారంలోకి వస్తే జాబులు, సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గుడ్ల రాజ్యలక్ష్మి, తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, సంపదరావు మురళీ, బాలల హక్కుల మాజీ కమిషన్ మెంబర్ పివివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మాజీ నాయకుని ఇంటికి వేలాడుతున్న హోర్డింగ్

## ఈ హోర్డింగ్‌కు ఎన్నికల కోడ్ వర్తించదా

**ప్రజాశక్తి- ఆమదాలవలస**

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చి 40 రోజులు దాటినప్పటికీ అధికారులు ఎన్నికల కోడ్ అమలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఎన్నికల షెడ్యూలు, ఎన్నికల నోటిఫికేషన్, అభ్యర్థుల నామినేషన్లు, నామినేషన్ల పరిశీలన అన్ని జరుగుతున్నా ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది దృష్టి సారించడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. సాక్షాత్తు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి కూతవేటు దూరంలో నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్డులో ఉన్న వైసిపికి చెందిన ఓ మాజీ నాయకుడి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ఉన్న హోర్డింగ్ వేలాడుతున్నా అధికారులకు కనిపించకపోవడం పట్ల పట్టణ ప్రజలు ఎన్నికల అధికారుల విధి నిర్వహణపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా హోర్డింగ్‌ను తొలగించి ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని పలువురు కోరుతున్నారు.

చర్చాగోష్టిలో మాట్లాడుతున్న గౌరీశంకర్

## 'గురజాడ'లో జాతీయ చర్చాగోష్టి

**ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్**

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ చర్చాగోష్టిలో గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ కళాశాల తెలుగు విభాగాధిపతి భమిడిపాటి గౌరీశంకర్ పాల్గొన్నారు. ఈగోష్టిలో ఉత్తరాంధ్ర అభివృద్ధి సాహిత్యంలో ప్రతిఫలాలు అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ డా.పులఖండం శ్రీనివాసరావు, గాయత్రి విద్యా సంస్థల అధినేత జి.వి.స్వామి నాయుడు, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ డా.మార్తాండ కష్ణ, కె.వి.వి.సత్యన్నారాయణ, రాజ్ కుమార్, వి.మహేష్ అభినందించారు.

## టిడిపిలో పలువురు చేరిక

**పొందూరు:** ఎన్నికలు సమీపిస్తున్నవేళ అధికార పార్టీ వైసిపికి షాక్‌లు తగులుతున్నాయి. మండలంలో ప్రతి గ్రామంలో వైసిపి నాయకులు ఆ పార్టీని వీడి టిడిపిలో చేరుతున్నారు. తండ్యాం, దళ్లిపేట, పొందూరుకు చెందిన 70 వైసిపి కుటుంబాలు శుక్రవారం రవికుమార్ సమక్షంలో టిడిపిలో చేరారు. తండ్యాంలో 15, దళ్లిపేటలో 20, పొందూరులో 35 కుటుంబాలకు చెందిన వారికి రవికుమార్ టిడిపి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్, కె.సత్యనారాయణ, ఎ.రాము, బి.శంకర భాస్కర్, ఎ.చినరంగ, ఎన్.శ్రీరంగ నాయకులు, బి.గిరి, ఎ.విజయలక్ష్మి, ఎ.వాణి, బి.హారిక, సుందరరావు, రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వారితో రవికుమార్